
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 237 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 9 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 237 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesdday 9 july 2024 PAGES : 8 PRICE : 5/-



## మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం


- సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు చాలా దురదృష్టకరం
- క్షతగాత్రులకు తక్షణ సాయం
- మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటన బాధితులను రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ వైద్య బీమా సేవల శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. సోమవారం విజయవాడలోని మణిపాల్ (8 మంది), ఆంధ్రా ఆస్పత్రుల్లో (8 మంది) చికిత్స - మిగతా3లో

# ఇంగ అంతా ఫ్రీ

- ఉచిత ఇసుక ఉత్తర్వులు
- జారీ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- ఉచిత ఇసుక పాలసీపై జీవో విడుదల..
- 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు మార్గదర్శకాలు జారీ
- కొత్త ఇసుక విధానాన్ని తెచ్చే వరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ
- అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక విధానాన్ని రద్దు చేసిన ప్రభుత్వం



అమరావతి

ఏపీలో ఉచిత ఇసుక పాలసీపై జీవో వచ్చేసింది. ఉచిత ఇసుక జీవోను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. పాత ఇసుక విధానాన్ని రద్దు చేస్తూ సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది. 2024 ఇసుక విధానం రూప కల్పన వరకూ సరఫరాకు మార్గదర్శకాలు జారీ చేసింది. 2019లో అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. కొత్త ఇసుక విధానాన్ని తెచ్చే వరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి వరకు వినియోగదారుడికి ఉచితంగా ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో నంబర్ 43ను జారీ చేసింది. వినియోగదారుడు ఎత్తుడు, దించుడు కూలీతో ఇతర చట్టబద్ధమైన పన్నులు చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొంది. వైసీపీ ప్రభుత్వంలోని 2019, 2021 ఇసుక విధానాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన రెండు ఇసుక పాలసీలను రద్దు చేస్తున్నట్టు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉచిత ఇసుకపై విధి - మిగతా3లో



# మహానేతకు ఘన నివాళి

- ఇడుపులపాయలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం జగన్
- రాష్ట్ర వ్యాప్తంగా రైతు దినోత్సవం

ఇడుపులపాయ

వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహానేత డాక్టర్ వైయస్ఆర్ 75వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తన తండ్రికి ఘన నివాళులర్పించారు. వైయస్ జగన్‌తో పాటు వైయస్ విజయమ్మ, వైయస్ భారతి, పలువురు కుటుంబ సభ్యులు కూడా పాల్గొని మహానేతకు నివాళులర్పించారు. - మిగతా3లో

# మా భవిష్యత్తు కాపాడారు

నారా లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగ విద్యార్థులు



మంగళగిరి

పాతికమంది దివ్యాంగ విద్యార్థులు ఇంటర్ మార్కు ల జాబితాలోని ఒక అంశం కారణంగా ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు కోల్పోయే ప్రమాదం రాగా... ఒక చిన్న వాట్సాప్ సందేశంతో వెంటనే స్పందించిన ఏపీ మంత్రి నారా లోకేశ్ అధికారులతో మాట్లాడి జీవో విడుదల చేయించడం, దాంతో ఇంటర్ - మిగతా3లో



## బాబుపై అనుమానాలున్నాయి

- రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అని చంద్రబాబు అంటున్నారు...
- ఇటీవల హైదరాబాదులో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం
- సీఎంల సమావేశం వివరాలు ఎందుకు బహిర్గతం చేయడంలేదన్న అంబటి
- ఈ సమావేశంపై చాలా ప్రశ్నలకు సమాధానం లేదని వెల్లడి

# మట్టి గణపతిని పూజిద్దాం

- ఏపీ డిప్యూటీ సీఎం, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్
- త్వరలోనే వినాయకచవితి
- నేడు మంగళగిరిలో పవన్‌ను కలిసిన ప్రకృతి ప్రేమికుడు విజయ్ రామ్
- ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై సూచన

మంగళగిరి

త్వరలో వినాయక చవితి పర్వదినం రానున్న నేపథ్యంలో, అందరూ మట్టి గణపతినే పూజించాలని ఏపీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇవాళ పర్యావరణ ప్రేమికుడు, - మిగతా3లో



## ఆర్మీ వాహనాలపై టెర్రరిస్టుల దాడి..

రెండ్రోజుల్లో ఇది రెండోసారి



శ్రీనగర్

జమ్మూకశ్మీర్‌లోని కతువా జిల్లా భర్నోటా గ్రామంలో మరోసారి టెర్రరిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ఇండియన్ ఆర్మీ వాహనాలను లక్ష్యంగా చేసుకుని సోమవారంనాడు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు సమర్ధవంతంగా తిప్పికొట్టాయి. తొలుత గ్రనేడ్ విసిరిన టెర్రరిస్టులు ఆ తర్వాత కాల్పులు జరిపిట్టు చెబుతున్నారు. బిల్లావార్ తహసిల్‌లోని లోహైమల్హార్ బ్లాక్ మచ్చేడి ప్రాంతంలో ఈ దాడి ఘటన జరిగింది. వెంటనే అదనపు బలగాలు ఘటనా స్థలికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. కుల్గాం జిల్లాలో భద్రతా బలగాలపై టెర్రరిస్టులు దాడి జరపడం గత రెండ్రోజుల్లో ఇది రెండవది. దీనికి ముందు కుల్గాం జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లపై ఆరుగురు టెర్రరిస్టులను ఆర్మీ మట్టుబెట్టింది.

# ఏపీలో షర్మిలే ప్రతిపక్షం



- బాబు, జగన్, పవన్ కల్యాణ్ అధికార పక్షమే...
- రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అదే జరిగితే కడపలో గల్లీగల్లీ తిరుగుతా...
- వైఎస్ పేరుతో వ్యాపారం చేసేవారు వారసులా?
- కడప పార్లమెంట్‌కు ఉపఎన్నికలు జరుగుతాయనే ప్రచారం జరుగుతోం దన్న తెలంగాణ సీఎం
- కడపకు వచ్చి షర్మిల కోసం, కాంగ్రెస్ కోసం పని చేస్తానని హామీ
- వైఎస్ ఆశయాలు మోసినవారే అసలైన వారసులని వ్యాఖ్య
- తన తండ్రి వైఎస్ స్ఫూర్తితో ఏపీలో షర్మిల ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని విమర్శ
- బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని చురక
- ఏపీ ప్రజల కోసం నిలబడి కొట్లాడేవారు...
- ఢిల్లీలో కలబడేవారు షర్మిల మాత్రమేనని వ్యాఖ్య
- నేను రాహుల్ గాంధీ తరపున వచ్చానన్న రేవంత్ రెడ్డి

మంగళగిరి

కడప పార్లమెంట్‌కు ఉప ఎన్నికలు జరగవచ్చుననే ప్రచారం జరుగుతోందని... అదే జరిగితే తాను కడపకు వచ్చి ఊరూరు... గల్లీ గల్లీ తిరిగి కాంగ్రెస్ కోసం, షర్మిల కోసం పని చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజు చాలామంది వైఎస్ పేరు మీద అన్ని రకాల లబ్ధిని పొందారని విమర్శించారు. కానీ ఆయన ఆశయాలు మోసిన ప్పుడే వారసత్వం అవుతుందన్నారు. వైఎస్ ఆశయాలను మోసినవారినే వారసులుగా గుర్తించాలని... అది షర్మిల మాత్రమే అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయాలనేది వైఎస్ కల అని, ఆ ఆశయం కోసం పని చేసేవారికి అండగా ఉండాలన్నారు కానీ వైఎస్ పేరు మీద వ్యాపారం చేసేవారు వారసులు అవుతారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ పేరు మీద వ్యాపారం చేసేవారు వారసులా? లేక ఆయన ఆశయం కోసం పని చేసేవారా? ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ సర్పంచ్ కూడా - మిగతా3లో




## 'నేను సైనికుడిని'

- మణిపూర్‌లో కాంగ్రెస్ ఎంపీ, విపక్ష నేత రాహుల్ గాంధీ పర్యటన
- నేను అస్సాం ప్రజలకు అండగా ఉన్నాను
- పార్లమెంటులో నేను వారి సైనికుడిని
- వరదలతో దెబ్బతిన్న రాష్ట్రానికి సమగ్ర సహాయాన్ని త్వరగా అందించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్
- "వరదలు లేని అస్సాంను తయారు చేస్తామని వాగ్దానం ఇచ్చిన బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ నిర్వహణలోపాన్ని ఈ సంఖ్యలు ప్రతిబింబిస్తాయి

# ఇంగ అంతా ఫ్రీ



-మొదటిపేజీ తరువాయి

విధానాలు ఖరారు చేస్తూ జీవో విడుదల చేసింది. 2024 కొత్త ఇసుక విధానాన్ని రూపొందించేంత వరకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఇసుక సరఫరాపై మార్గదర్శకాల విడుదల చేసింది. ఇసుక తవ్వకాల నిమిత్తం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. జిల్లా ఇసుక కమిటీల్లో జిల్లా ఎస్పీ, జేసీ సహా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఉండనున్నారు. జిల్లాల్లోని స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని జిల్లా ఇసుక కమిటీలకు సర్కార్ సూచనలు చేసింది.

49 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఇసుక రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లల్లో అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డి-సిల్టేషన్ ప్రక్రియకు ఆదేశించింది. డి-సిల్టేషన్ ప్రక్రియ ఎక్కడెక్కడ చేపట్టాలనే అంశాలపై జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయం తీసుకోనున్నాయి. ఇసుక లోడింగ్, రవాణ ఛార్జీలను నిర్ధారించే బాధ్యతను జిల్లా కమిటీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీల చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారా జరపాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇసుకను తిరిగి విక్రయించినా ఇతర రాష్ట్రాలకు తరలించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. భవన నిర్మాణ మినహా ఉచిత ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించొద్దని స్పష్టం చేసింది. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా పెనాల్టీలను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కాగా.. నేటి నుంచి ఉచిత ఇసుక పాలసీ అమలులోకి వస్తుండటంతో ఉదయం నుంచే స్టాక్ పాయింట్స్ వద్ద వాహనాలు బారులు తీరాయి. అయితే ఉదయం ఇసుక పాలసీపై ప్రభుత్వం నుంచి జీవో ఇంకా విడుదల కాకపోవడంతో అధికారులు ఎదురు చూపులు చూశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జీవో విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మధ్యాహ్నానికి ఉచిత ఇసుక పాలసీపై ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అధికారుల మధ్య సమన్వయ లోపమే జీవో విడుదలకు ఆలస్యం అని కింద స్థాయి అధికారులు తెలిపారు.

# ఏపీలో షర్మిలే ప్రతిపక్షం

-మొదటిపేజీ తరువాయి

గెలవదనే చోట షర్మిల పగ్గాలు చేపట్టారు ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనీసం సర్పంచ్‌ను కూడా గెలుచుకోదని చెబుతారని... అది తెలిసి కూడా షర్మిల బాధ్యత తీసుకున్నారని కితాబునిచ్చారు. వైఎస్ ఆశయ సాధన కోస ఆమె ఈ బాధ్యతలను స్వీకరించారన్నారు. అలాంటి షర్మిలకు తాము నూటికి నూరు శాతం తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏపీ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఇక్కడకు తనతో పాటు తన మంత్రివర్గం అంతా వచ్చిందని... మీకు అండగా ఉంటామని చెప్పడానికే వచ్చామన్నారు. ప్రతి అడుగుకు సందర్భం వస్తుందని... ప్రజలు మున్ముందు సరైన తీర్పు ఇస్తారన్నారు.

**ఊరూరు తిరిగే బాధ్యతను తీసుకుంటా**

కడప పార్లమెంట్‌కు ఉప ఎన్నికలు వస్తే ఊరురు తిరిగే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. కడప పౌరుషాన్ని ఢిల్లీకి చూపించే అవకాశమొస్తే తాను గల్లీ గల్లీ... ఇల్లిల్లూ తిరుగుతానన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో... అదే కడప నుంచి మనం ముందుకు సాగుదామని ధైర్యం చెప్పారు. ఎక్కడైతే దెబ్బతిన్నామో... అదే కడప నుంచి మొదలు పెడదామన్నారు. 2009లో వైఎస్ మరణం తర్వాత షర్మిల ఓదార్పు యాత్రను ప్రారంభించి... ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తల కోసం అలుపెరగని కృషి చేశారని కితాబునిచ్చారు.

**వైఎస్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ పాదయాత్ర**

20 ఏళ్ల క్రితం వైఎస్ చేసిన పాదయాత్ర స్ఫూర్తితో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన పాదయాత్ర వల్లే కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 100 సీట్లు గెలుచుకున్నామని తెలిపారు. 1999లో వైఎస్ ప్రతిపక్ష నాయకుడిగా పోషించిన పాత్రను ఈరోజు రాహుల్ గాంధీ లోక్ సభలో పోషిస్తున్నారన్నారు. వైఎస్ అంటే మనకు గుర్తుకు వచ్చేది 'మాట తప్పేది లేదు.. మడమ తిప్పేది లేద'ని గుర్తు చేశారు.

**బాబు, జగన్, పవన్ కల్యాణ్ అధికార పక్షమే...**

బాబు (చంద్రబాబు), జగన్, పవన్ కల్యాణ్... ఈ ముగ్గురూ అధికారపక్షమేనని... బీజేపీ అంటే వీరు ముగ్గురేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఏపీలో



ఉన్న ప్రతిపక్షం కేవలం షర్మిల, కాంగ్రెస్ పార్టీయే అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి వైఎస్ స్ఫూర్తితో ఏపీలో షర్మిల ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇక్కడి పరిణామాలు చూస్తుంటే 1999లో వైఎస్ ఎలాగైతే ప్రతిపక్ష పాత్ర పోషించారో ఇప్పుడు షర్మిల అదేవిధంగా కొట్లాడుతున్నారని కితాబునిచ్చారు. ఈ రాష్ట్ర రాజకీయాల గురించి తాను ఎక్కువగా మాట్లాడదల్చుకోలేదని... కానీ బీజేపీ అంటే మాత్రం, బాబు, జగన్, పవన్ అని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షమనేదే లేదన్నారు. ఉన్నదంతా మోదీ పక్షమేనని విమర్శించారు. ఈ ముగ్గురు నాయకులు మోదీ వైపే ఉంటారన్నారు. అంతా అధికారపక్షమే అయినప్పుడు ఇక ప్రతిపక్షం ఎవరు? ఆ నాయకురాలు షర్మిలే అని వ్యాఖ్యానించారు. ఏపీ ప్రజల కోసం నిలబడి కొట్లాడేవారు... ఢిల్లీలో నిలబడి కలబడేవారు షర్మిల మాత్రమేనన్నారు. అందరూ షర్మిల నాయకత్వంలో పని చేయాలని సూచించారు. 2029లో షర్మిల ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. 2029లో దేశంలో కాంగ్రెస్ గెలిచి రాహుల్ ప్రధాని అవుతారని, ఏపీలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**రాహుల్ గాంధీ పంపించారు...**

వైఎస్ 75వ జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు. వైఎస్ దూరమై 15 ఏళ్లైనా జ్ఞాపకాలు మిగిలే ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ మణిపూర్ పర్యటనకు వెళ్ళినందున... ఆయన తరఫున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తనను ఆదేశించారన్నారు. ప్రజా సంక్షేమంలో వైఎస్ అరుదైన ముద్ర వేశారన్నారు.

**బాగా ప్రిపేర్ అయి మండలికి వెళ్లేవాడిని**

2007లో తాను ఎమ్మెల్సీగా మండలికి వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు ఎంతగా చదువుతారో తనకు తెలియదు కానీ... తాను మాత్రం మండలి సమావేశాలకు వెళ్లడానికి రాత్రంతా కూడా చదివి వెళ్లేవాడినని తెలంగాణ సీఎం గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తాను బలమైన వాదన వినిపించేవాడినన్నారు. వైఎస్ 2009లో రెండోసారి సీఎం అయ్యారని... అప్పుడు కూడా ప్రిపేర్ అయి వెళ్ళేవాడినన్నారు. మొదటి బడ్జెట్ సమావేశాల్లో తన ప్రసంగం విని ఆయన తనను ప్రోత్సహించే ఉద్దేశంతో సమాధానం ఇచ్చేవారని గుర్తు చేసుకున్నారు. తనను ప్రోత్సహించవద్దని శైలజానాథ్ ఆరోజు వైఎస్‌కు చెవిలో చెప్పినట్లుగా అనిపించిందని.. కానీ వైఎస్ మాత్రం తనను ఉత్సాహపరిచేవిధంగా మాట్లాడారని గుర్తు చేసుకున్నారు. తాను ముఖ్యమంత్రిని అయ్యాక.. సభానాయకుడిగా కూర్చొని గుర్తు చేసుకున్నది వైఎస్ మాట్లాడిన మాటలనే అని చెప్పారు. కొత్తగా వచ్చిన వారు అవగాహనతో మాట్లాడితే వాటిని వినాలని.. ప్రభుత్వం తరఫున సమాధానం ఇవ్వాలని వైఎస్ నుంచి నేర్చుకున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమం, అభివృద్ధిపై వైఎస్ లేని లోటు తెలుస్తోందన్నారు.

# మా భవిష్యత్తు కాపాడారు...

-మొదటిపేజీ తరువాయి

మార్కుల జాబితాల ఫార్మాట్ మారడం... ఆ దివ్యాంగ విద్యార్థులు ప్రముఖ ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు పొందడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో, ఆ 25 మంది దివ్యాంగ విద్యార్థులు నేడు ఉండవల్లి వచ్చి మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. సర్... మీ వల్ల మా ఫ్యూచర్ నిలబడింది అంటూ వేనోళ్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికైతే అవధుల్లేవు. ఒక్క జీవోతో తమ బిడ్డల భవిష్యత్తు బంగారు బాటలు వేశారంటూ లోకేశ్ కు ధన్యవాదాలు తెలుపుకున్నారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "అధికారులతో యుద్ధ ప్రాతిపదికన జీవో.225 విడుదల చేయించడంతో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థల్లో పాతికమంది దివ్యాంగ విద్యార్థులు సీట్లు సాధించారు. ఆ 25 మంది దివ్యాంగ విద్యార్థులు ఇవాళ వారి తల్లిదండ్రులతో కలిసి ఉండవల్లి నివాసానికి వచ్చి నాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ విద్యార్థులందరినీ అభినందించాను. వారికి ల్యాప్ ట్యాప్ లు బహూకరించాను. సింపుల్ గవర్నమెంట్-ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే మా లక్ష్యం అని వారికి వివరించాను" అని నారా లోకేశ్ వివరించారు.

**ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కరెక్ట్ పర్సన్ వచ్చాడనిపించింది: ఓ దివ్యాంగ విద్యార్థి తండ్రి**

ఏపీ మంత్రి నారా లోకేశ్ చొరవతో 25 మంది దివ్యాంగ విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు పొందగలిగారు. ఇవాళ ఆ దివ్యాంగ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి మంగళగిరి వచ్చిన నారా లోకేశ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓ దివ్యాంగ విద్యార్థి తండ్రి... వేదికపై ఉన్న నారా లోకేశ్ తో ముఖాముఖిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మా అబ్బాయికి ఓ విద్యా సంస్థలో చేరేందుకు అడ్మిషన్ కు సంబంధించిన సమస్య వచ్చింది. దాంతో మంగళగిరిలో ఉండే నా స్నేహితుడు కిశోర్ కు చెబితే, నారా లోకేశ్ గారిని నేరుగా ఇంటికి వెళ్లి కలవొచ్చు అని చెప్పాడు. నేను మీ (లోకేశ్) మీ ఇంటికి వచ్చాను సర్. అయితే మీరు ఇక్కడ లేరని, హైదరాబాద్ లో ఉన్నారని సెక్యూరిటీ వాళ్లు చెప్పారు. దాంతో, నా స్నేహితుడు కిశోర్ కు ఈ విషయం చెబితే, లోకేశ్ గారికి ఫోన్ చేయొద్దు, వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపండి... వెంటనే స్పందిస్తారు అని చెప్పాడు సర్. దాంతో మీకు మెసేజ్ పంపించాం. కేవలం అరగంటలోనే మీ నుంచి కాల్ వచ్చింది సర్. నిజంగా నమ్మలేకపోయాం. వారం రోజుల్లోనే సమస్య పరిష్కారం కావడంతో మాకు గూస్ బంప్స్ వచ్చాయి. ఇదంతా మేం ఏమాత్రం ఊహించలేదు సర్. చంద్రబాబు గారు అన్నట్టు వ్యవస్థపై నమ్మకం, అనుభవం ఉన్న వాళ్లు వస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందనేది ఈ ఘటన ద్వారా తెలుసుకున్నాం సర్. ఈ విషయంలో మా అబ్బాయి కానీ, మేం కానీ మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం సర్" అని ఆ వ్యక్తి భావోద్వేగాలతో వ్యాఖ్యానించారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

-మొదటిపేజీ తరువాయి



ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయ్ రామ్ మంగళగిరిలో మంత్రి పవన్ కల్యాణ్ నివాసానికి విచ్చేశారు. పవన్ కల్యాణ్ తో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, త్వరలో వినాయక చవితి రాబోతోందని, ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అంతేకాకుండా, జల కాలుష్యాన్ని కూడా అరికట్టవచ్చని తెలిపారు. మట్టి గణపతికి పూజలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అభిప్రాయపడ్డారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలనే ఉపయోగించేలా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్టు పవన్ వెల్లడించారు. ఇక, దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారని, అయితే బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని నిపుణులు చెబుతున్నారని వివరించారు. బటర్ పేపర్ కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడాలని సూచించారు. వాటి వ్యర్థాల నిర్వహణ కూడా సులభమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నామని వెల్లడించారు. కాగా, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు విజయ్ రామ్ ఇవాళ పవన్ ను కలిసిన సందర్భంగా... ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. పర్యావరణానికి హాని కలిగించని వస్తువుల వినియోగంపై తన ఆలోచనలు పంచుకున్నారు. అంతేకాదు, ప్రకృతి సేద్యం విధానంలో పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిళ్లై సాంబ తదితర బియ్యం రకాలను కూడా పవన్ కు చూపించారు.

## మహానేతకు ఘన నివాళి



-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని వైయస్ఆర్‌కు జయంతి నివాళులర్పించారు.

**కడప ఎయిర్ పోర్ట్‌లో..**

దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని రైతుసంక్షేమం కోసం 2019వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్ జగన్ మోహన్ రెడ్డివినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రైతు పక్షపాతి అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గుర్తింపుగా రైతు దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల పాటు ఏపీలో రైతు దినోత్సవాన్ని వైయస్ఆర్ జయంతి సందర్భంగా నిర్వహించారు. ఇవాళ మహానేత వైయస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకొని వైయస్ఆర్ జిల్లాలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు రైతు దినోత్సవాన్ని నిర్వహించి, వైయస్ఆర్ వ్యవసాయ రంగానికి చేసిన మేలులను గుర్తు చేసుకుంటున్నారు. రైతు దినోత్సవం సందర్భంగా కడప ఎయిర్ పోర్ట్ లో వైయస్ జగన్ మోహన్ రెడ్డికి వైయస్ఆర్‌సీపీ రైతు విభాగం నాయకులు, రైతులు, పార్టీ నాయకులు నాగలి బహుకరించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు దినోత్సవాన్నివైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నారు. రైతు సాధికారత కోసం కషి చేసిన వైయస్ఆర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని వైయస్ జగన్ ప్రభుత్వం రాష్ట్ర రైతు దినోత్సవంగా నిర్వహించింది. అప్పట్లో ఐదేళ్ల పాటు రైతు దినోత్సవ సందర్భంగా అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు జరిగాయి.

## మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం

-మొదటిపేజీ తరువాయి

పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటన చాలా దురదష్టకరమన్నారు. మొత్తం 16 మంది గాయపడ్డారని, వీరిలో మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మరణించారని తెలిపారు.

మతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు వెల్లడించారు. బాధితుల కుటుంబసభ్యులకు ప్రమాద సమాచారం పంపించడం జరిగిందన్నారు. క్షతగాత్రుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి పథకాలను కార్మికులకు సదరు సిమెంట్ ఫ్యాక్టరీ వర్తింపజేస్తున్నదీ లేనిదీ విచారించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. క్షతగాత్రులకు యాజమాన్యం, ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ కమిషనర్ ఎం.శేషగిరిబాబు, విజయవాడ ఆర్డీవో బి.హెచ్. భవానీ శంకర్, డీఎంహెచ్‌వో ఎం. సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## బాబుపై అనుమానాలున్నాయి: అంబటి రాంబాబు

ఇటీవల హైదరాబాదులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడంపై ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్ల వంటివని చేసిన వ్యాఖ్యల పట్ల అంబటి సందేహాలు వ్యక్తం చేశారు. చంద్రబాబు తెలంగాణ డిమాండ్లను అంగీకరించినట్టేనా? ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన ఏం ద్రోహం చేయబోతున్నారు? రెండు రాష్ట్రాలు రెండు కళ్లు వంటివని అనడంలో అంతరార్థం ఏమిటి? దీని వెనుక ఏం కుట్ర ఉంది? ఇద్దరు సీఎంల సమావేశంలో ఏం చర్చించారు? ఎందుకు ఆ వివరాలను రహస్యంగా ఉంచుతున్నారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. "ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చాలా ప్రశ్నలకు సమాధానం రాలేదు. ఆ సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారో కూడా చెప్పలేదు. టీటీడీ ఆదాయంలో, ఏపీ పోర్టుల్లో వాటా కావాలని తెలంగాణ అడిగింది. నాగార్జున సాగర్ డ్యామ్ విషయంలో అనేక వివాదాలు ఉన్నాయి... దానిపై చంద్రబాబు మాట్లాడకపోవడం ఏంటి?" అని అంబటి ధ్వజమెత్తారు. "ఆంధ్రప్రదేశ్ విభజన జరిగాక రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు... కానీ, పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సిన హైదరాబాద్ ను వినియోగించుకోకుండా చంద్రబాబు ఎందుకు పారిపోయి వచ్చారు? తప్పు చేసినందునే మెడపట్టి గెంటేశారు. రాష్ట్ర విభజన వలన ఏపీకి తీవ్ర అన్యాయం జరిగితే... తెలంగాణతో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా చంద్రబాబు అంతకంటే ఎక్కువగా ఏపీకి అన్యాయం చేశారు. ఇప్పుడు ఐదు గ్రామాలను తెలంగాణకు ఇచ్చేసేందుకు చంద్రబాబు అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బడుగుల చెడుగుడు

## ఒక్క ఇల్లూ ఇవ్వని గత పాలకులు

## అద్దెలు భారమై లబ్ధిదారుల అగచాట్లు

## కూటమి రాకతో చిగురిస్తున్న ఆశలు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 8)

తల దాచుకోవడానికి తమకంటూ ఒక సొంత గూడు సమకూరబోతోందని సంతోషించిన బడుగు జీవుల ఆశలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ నీళ్లు చల్లారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీ టిడ్కో) ఆధ్వర్యంలో చేపట్టిన నివాస గృహాల నిర్మాణాన్ని అయిదేళ్ల పాటు నీరుగార్చారు. అత్యాధునిక సాంకేతికతతో సకల సౌకర్యాలతో 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లు కట్టించి అందించాలని గత టిడిపి సర్కారు తలచింది. అర్హతలకు అనుగుణంగా లబ్ధిదారులనూ ఎంపిక చేసింది. తమ వాటా కింద 300 చ.అ. ఇంటికి రూ.500 చెల్లించాలి. 365, 430 చ.అ. గఅహానికేమో రూ. 50 వేలు, లక్ష చొప్పున కట్టాలి. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వ రాయితీ, లబ్ధిదారుల వాటా పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా టిడ్కో సమకూర్చుకుంటుంది. లబ్ధిదారుల పేరిట తీసుకునే ఆ అప్పులపై రెండేళ్ల మారటోరియం ఉంటుంది. పనులన్నీ పూర్తిచేసి ఇళ్లు అప్పగించేస్తే, ఆపై నెలవారీ వాయిదాల్లో వారు రుణాలను తిరిగి చెల్లిస్తారు. ఈ పద్ధతిలో 2019 ఎన్నికల నాటికి ఇళ్లన్నీ దాదాపుగా ఒక కొలిక్కి వచ్చాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ వీటికి వీలైనంత త్వరగా తుది మెరుగులద్దించి లబ్ధిదారులకు అందజేసుంటే బాగుండేది. ఆ పని చేయడానికి ఆయనకు మనసొప్పలేదు. అయిదేళ్లూ ఒక్క ఇల్లూ ఇవ్వకుండా సామాన్య కుటుంబాల ఉసురు పోసుకున్నారు.

### జగన్ గద్దెనెక్కుతూనే అంతా రివర్స్

ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో లబ్ధిదారుల ఆశలన్నీ రివర్స్ అయ్యాయి. రివర్స్ టెండర్లంటూ 25 శాతం కంటే తక్కువ నిర్మాణాలంటూ జిల్లాలో 2,400 ఇళ్లను రద్దు చేసింది. అంతకంటే ఎక్కువ పనులు పూర్తయిన 9,568 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో నిలిచిపోయాయి. ఇందులో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 6,112, 365 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1,824, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1,632 ఇళ్లు ఉన్నాయి. అయిదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో టిడ్కో సముదాయాల్లో వినియోగించిన సామగ్రి తుప్పుపట్టి, కొన్ని శిథిలమయ్యాయి. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి సముదాయాలు విషపురుగులకు ఆవాసాలయ్యాయి. నీళ్లు నిలిచి ప్రాంగణాలు చెరువులను తలపిస్తున్నాయి.

### జిల్లాలో నిలిచిన ఇళ్లు 9,568

2018లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు 1, ఒంగోలు 2, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, అద్దంకి, కందుకూరు, చీరాల, చీమకుర్తిలో టిడ్కో ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తలపెట్టింది. చీరాల, చీమకుర్తిలో స్థల సమస్యతో ప్రారంభం కాలేదు. మిగిలిన చోట్ల 11,968 ఇళ్ల పనులు చేపట్టింది. 2019 ఎన్నికల ఫలితాల నాటికి కందుకూరులో 80, మిగిలిన ప్రాంతాల్లో 60 నుంచి 70 శాతం పనులు పూర్తయ్యాయి.

### అప్పగించకుండానే కిస్తీలకు నోటీసులు

టిడ్కో ఇల్లు వస్తుందన్న ఆశతో లబ్ధిదారులు తమ వాటా నగదు చెల్లించారు. కొందరు అప్పులు చేసి మరీ కట్టారు. తీరా డబ్బులు కట్టిన అందరికీ ఇళ్లు మంజూరు కాలేదు. పదకొండు వేల మందికి రూ.21 కోట్లు తిరిగి చెల్లించాల్సి ఉండగా వైసీపీ ప్రభుత్వం ఆ డబ్బులు కూడా తిరిగివ్వలేదు. గఅహాలు వచ్చిన వారికీ ఇళ్లు స్వాధీనం చేయలేదు. 365, 430 ఎస్ఎఫ్టీ కేటగిరి లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసి నేరుగా టిడ్కోకు జమ చేశాయి. దీంతో ఇళ్లు చేతికి అందకనే కొందరు కిస్తీలు కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. కిస్తీ డబ్బులు చెల్లించాలని బ్యాంకుల నుంచి నోటీసులు రావడంతో లబ్ధిదారులు ఆందోళన చెందారు. జిల్లా విభజన తర్వాత ఒంగోలులో 4,128, గిద్దలూరు 1,248, మార్కాపురంలో 912, కనిగిరిలో 912 టిడ్కో ఇళ్లు నిర్మాణంలో ఉండగా అక్కడ ఇంకా మౌలిక వసతులు కూడా కల్పించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలై టిడిపి కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో ఈసారైనా ఇళ్లు పూర్తయ్యి చేతికందుతాయని లబ్ధిదారులు ఎంతగానో ఆశిస్తున్నారు.

# సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 8)

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం ఆమె మార్కాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఆమె ఇక్కడే ఉన్నారు. ఆసుపత్రిలోని సదుపాయాలను, ఔట్ పేషెంట్, కాన్పులు, చిన్నపిల్లల వార్డు, సదరం విభాగాలను, స్టాఫ్ కోసం వంట చేసే గదిని, మందుల గదిని పరిశీలించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రికి రోజుకు సగటున ఎంతమంది వైద్యం కోసం వస్తున్నారు, వారిలో ఎంత మందిని ఒంగోలు జి.జి. హెచ్. కు రిఫర్ చేస్తున్నారు, తదితర వివరాలను ఆమె వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రోగులతోనూ ప్రత్యేకంగా ఆమె మాట్లాడారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో (తరువాయి 4లో...)

# ఉచిత ఇసుకతో ప్రతి పేదవాడి ఇంట పండుగ



## పారదర్శక విధానంతో నాణ్యమైన ఇసుక పంపిణీయే మా ప్రభుత్వ లక్ష్యం

## ఉచిత ఇసుక పంపిణీ విధానం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం

## గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రి

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 8)

చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చి నెల రోజులలోపే అమలులోకి తెచ్చిన పేదల ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందన్నారు. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ జీవో (తరువాయి 4లో...)

# గృహ నిర్మాణ అవసరాలకు ఉచిత ఇసుక

## పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక కొండలు

## 42 వేల మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం

## అక్రమ డంప్‌ల పై కొరడా

## రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి

## డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 8)

గత ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ అక్రమ రవాణా చెలామణి కి చెల్లుచీటి ఇచ్చి ఎన్ డి ఎ ప్రభుత్వం గృహ నిర్మాణాలకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తెచ్చిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని ప్రతి ఒక్కరూ అద్వినియోగం చేసుకోవాలని సోమవారం కొండపి నియోజకవర్గం చతుకుపాడు పాలేరు పరీవాహక ప్రాంతం లోని ఇసుక నిల్వ కేంద్రం వద్ద ఆయన ప్రారంభించారు. జిల్లా లో ఉన్న అక్రమ నిల్వ కేంద్రాల లను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలకు అవసరమైన ప్రజలు కేవలం సీనరేజ్, లోడింగ్ చార్జీ లు చెల్లించి ముందుగా నిల్వ కేంద్రాలనుండి నిబంధనల ప్రకారం ఇసుక ను ఉచితంగా పొందవచ్చని మంత్రి కోరారు. చతుకుపాడు వద్ద ఇసుక నిల్వ కేంద్రం లో 42 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటు లో ఉందని దానిని ఉచితంగా పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వం ఇచ్చిన హామీ ల లో భాగంగా ముందుగా ఎన్ టి ఆర్ భరోసా అమలు చేయడం జరిగిందని సోమవారం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి గృహ నిర్మాణ అవసరాలకు ఉచిత ఇసుక అమలు చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానం తో పేదలకు సొంత ఇంటి కల తీర బోతుందని ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని తో బాబు షూరిటి భవిష్యత్ గ్యారంటీని అమలు చేసి ఇచ్చిన హామీ లు సాధించడం జరిగిందన్నారు. చరిత్రలో లేని విధంగా పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇంత పెద్ద ఇసుక కొండలు తయారు చేసిన ఘనత గత వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముందుగా (తరువాయి 4లో...)

# సీఎంల సమావేశాన్ని అభినందించాల్సింది పోయి



## అవాకులు... చెవాకులు పేలుతారా

## కేసుల భయంతో చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకున్న కాకాణి కూడా ఆయన గురించి మాట్లాడటమా

## ఓ వైపు చేసిందంతా దోపిడీ

## మరో వైపు నోరు తెరిస్తే బూతులు, అబద్ధాలు

## డ్రగ్స్ నియంత్రణకు కమిటీ వేస్తే కాకాణికి అంత ఉలుకెందుకో

## తిరుమలను అవినీతి కేంద్రంగా మార్చిన మీకు ఆ క్షేత్రం పేరు ఎత్తే అర్హత ఎక్కడిది

## చేసిన ప్రతి తప్పుకు ఫలితం అనుభవించాల్సిందే

## మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ఫొటో నెం. 41

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)

చాలా కాలం తర్వాత ఇద్దరు సీఎంలు సమావేశమై రెండు రాష్ట్రాల ప్రయోజనాల గురించి చర్చిస్తే కాకాణి గోవర్ధన్ రెడ్డి పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. ఇద్దరు సీఎంలు, ఇరు రాష్ట్రాల మంత్రులు, అధికారులతో కలిసి చర్చించిన సమావేశంపై అంత ఏడుపెందుకో అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తిరుమల దేవస్థానంలో వాటా కోరారు. ఓడరేవుల్లో భాగం అడిగారు, సముద్ర తీరంలో వాటా కావాలన్నారు..అని నోటికొచ్చినట్టు మాట్లాడారు...ఆ సమావేశంలో కాకాణి పిల్లిలా టేబుల్ కింద కూర్చుని విన్నాడా అన్నారు. గత ఐదేళ్లలో ఒక సీఎం ప్యాలెస్ కు, మరో సీఎం ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారన్నారు. ఒకరి రాష్ట్రంలో మరొకరు ఆస్తులు దోచుకునే లోపాయకారి ఒప్పందాలకు పరిమితమయ్యారు. సీనియర్ నాయకుడైన చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి నెల గడవక ముందే రాష్ట్ర ప్రయోజనాల కోసం శ్రమిస్తున్నారన్నారు. ఒక అడుగు తగ్గి తెలంగాణ సీఎంతో సమావేశానికి వెళ్లారన్నారు. ఈ సమావేశాన్ని అభినందించాల్సింది పోయి అవాకులు..చెవాకులు పేలుతారా అన్నారు. అయినా ప్యాలెస్ లో కూర్చునుండేవారికి ప్రజల కష్టాలు ఏం తెలుస్తాయిలే అన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి జనంలోకి రావాలంటే రోడ్ల పక్కన చెట్లు నరకాలి..హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుంటే కింద దుకాణాలు మూసేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి కాలు బయటపెడుతున్నారంటేనే కర్ఫ్యూ వాతావరణంతో నియంతలా ఎమర్జెన్సీ రోజులను మరిపించారన్నారు. 30 ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కుని కేంద్రం నుంచి రాష్ట్రానికి రావల్సిన వాటా నిధులను తెచ్చుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో కేంద్రం నుంచి రావల్సిన 60 శాతం నిధులను తెచ్చుకోలేక అనేక కీలక పథకాలను మూలనపెట్టిన మీరు రాష్ట్రాలు, వాటాలు గురించి మాట్లాడుతారా అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా అట్టర్ ఫ్లాప్ అయి సర్వేపల్లిలో కూర్చుకుని ఇసుక, మట్టి, గ్రావెల్, తెల్లరాయి, టోలు గేట్ దందాలతో బతికాడన్నారు. కల్తీ మద్యం కేసుల్లో నుంచి బయటపడేయాలని చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకుని ప్రాధేయపడిన కాకాణి కూడా ఈ రోజు ఆయన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ నకిలీ పత్రాలు సృష్టించాడు. ఈ రోజుకీ సుప్రీం కోర్టు ఇచ్చిన కండీషన్ బెయిల్ పై బతుకుతున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి 30 కేసులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి 7 కేసుల్లో నిందితులుగా ఉన్నారు. ఏ కేసులోనూ తప్పించుకోలేరన్నారు. ఓ వైపు చేసేదంతా దోపిడీ...మరోవైపు చెప్పేవన్నీ అబద్ధాలు, కూసేవన్నీ బొల్లికూతలు అన్నారు. చంద్రబాబు నాయుడు గురించి నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇక నైనా మానుకోండి. ఆయనేమైనా ప్యాలెస్ కు పరిమితమయ్యే పిల్లి అనుకుంటున్నారా అని అన్నారు. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినా లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సాక్షిలో పిచ్చి కూతలు రాస్తున్నారు. ఆ సాక్షి పత్రికను ప్రజలెవరూ చదవకపోవడంతో వలంటీర్ల పేరుతో ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బు కట్టి సర్క్యులేషన్ పెంచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రామోజీరావుతో పాటు శైలజా కిరణ్‌ను అక్రమంగా జైలుకు పంపాలని ఐదేళ్లూ జగన్మోహన్ రెడ్డి చేయని ప్రయత్నాలు లేవన్నారు. ఓ వైపు పత్రికా రంగం, మరో వైపు సినీరంగం, ఒక ఫిల్మ్ సిటీ, ఒక మార్గదర్శి..ఇలా రోల్ మోడల్ గా నిలిచిన రామోజీరావును జైలుకు పంపాలని ప్రయత్నం చేసిన మీరు కూడా పత్రికల గురించి మాట్లాడుతారా అని ప్రశ్నించారు. తిరుమలలో వాటా అడిగారంట..ఈ మాట అనడానికి సిగ్గుందా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల ఏడు కొండలు కాదు..మూడు కొండలు అని మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కోట్లకు కోట్లు దోచుకుని తిరుమల క్షేత్రంలో వ్యవస్థలను భ్రష్టుపట్టించారన్నారు. ప్రపంచలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని అవినీతి కేంద్రంగా (తరువాయి 4లో...)

# సమయపాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు






సరిగా వైద్య సేవలు అందటం లేదని, ఎక్కువ కేసులను ఒంగోలుకు రెఫర్ చేస్తున్నారని, వైద్యులు కూడా డ్యూటీ సమయంలో పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం లేదని ' మీకోసం ' కార్యక్రమంలో ఫిర్యాదు రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు చెప్పారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ల పేర్లు, ఫోన్ నంబర్, ఫోటోలతో సహా చార్ట్ తయారు చేసి ఆసుపత్రిలో ఉంచాలని ఆదేశించినట్లు చెప్పారు. అదేవిధంగా రోగులకు డైట్ కూడా మెనూ ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని చెప్పినట్లు తెలిపారు. ప్రతి కేసును కాకుండా అనివార్యమైన సందర్భంలోనే రోగులను ఒంగోలు జి.జి.హెచ్.కు రిఫర్ చేయాలని చెప్పానన్నారు. వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించానని ఆమె తెలిపారు. ఈ ఆసుపత్రిని మొదటిసారి తనిఖీ చేస్తున్నానని, మరోసారి ఆకస్మికంగా రాత్రి వేళలో తనిఖీ చేస్తానని కలెక్టర్ చెప్పారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, సదరం సర్టిఫికెట్ల జారీలో ఏమైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజమన్నార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సావిత్రి, ఇతర వైద్యులు ఉన్నారు.

## సీఎంల సమావేశాన్ని అభినందించాల్సింది పోయి

మార్చిన మీరు తిరుమల గురించి మాట్లాడటమా ఏడో తరగతి పిల్లల బ్యాగుల్లోనూ గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ తీసుకొచ్చిందన్నారు. ఈ డ్రగ్స్ నియంత్రణకు ఇరు రాష్ట్రాలు ఇద్దరు డీజీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడాన్ని మీరు తప్పుపడతారా అన్నారు. డ్రగ్స్ పై విచారణ జరిగితే బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీ గుట్టు బయటపడిపోతోందని కాకాణి వణికిపోతున్నాడన్నారు. 2023లో ఆయనకు జారీ చేసిన ఎమ్మెల్యే స్టిక్కర్ రేవ్ పార్టీ వద్ద దొరకడంతో ఆయనలో భయం ఎక్కువైందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన అక్రమాలు, దోపిడీ, అవినీతి దేనినీ వదిలిపెట్టమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వందల మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించాడు, వందల మందిని జైళ్లకు పంపించాడన్నారు. చేసిన ప్రతి తప్పుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫలితం అనుభవించాల్సిందే. కాకాణి చేసిన పాపాలకు ఇప్పటికే ఎందరో సస్పెండ్ అయ్యారు. ఇంకెంతమంది అధికారులు సస్పెండ్ అవుతారో, ఎంత మంది జైళ్లకు వెళుతారో చూద్దామన్నారు. నారా చంద్రబాబు నాయుడుపై నోరు పారేసుకుంటే ఫలితం అనుభవించక తప్పదన్నారు. అసెంబ్లీలో 164 మంది ఎమ్మెల్యేలను చూసి జగన్మోహన్ రెడ్డికి ఫ్యాంట్లు తడిచిపోతున్నాయి. రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోందన్నారు. నెల్లూరులో పిన్నెల్లిని పరామర్శించేందుకు వచ్చినప్పుడు చెట్లు నరికించలేదని, షాపులు మూయించలేదని బాధ పడుతున్నారా అన్నారు. రేపు పిన్నెల్లికి తోడుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పోయినప్పుడు జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వస్తే చెట్లు నరికిస్తాం, షాపులు మూయిస్తాం, బ్యారికేడింగ్ చేయిస్తామన్నారు.

## ఉచిత ఇసుకతో ప్రతి పేదవాడి ఇంట పండుగ

నెంబర్ 43 విడుదల చేయడం బదుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుంది,నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు. పారదర్శకత, ముందుచూపుతో ఇసుక పాలసీని రూపొందించడం జరిగింది,ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టిన జగన్ రెడ్డి అన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను విచ్చలవిడిగా నడిపింది,ఒక్క ఇసుక కుంభకోణం ద్వారా వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురుల అవతారం ఎత్తి రూ 50వేల కోట్లకు పైగా దోచుకున్నారన్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ.3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఉండేదన్నారు. వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా గృహ నిర్మాణాలు చేపట్టవచ్చంటేనే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారు,మినహాయించి ప్రజాధనాన్ని ధారధత్తం చేశారన్నారు. నిర్వహణ ఖర్చుల కోసం నామినల్ ధరలు,రవాణా,లోడింగ్ ఛార్జీలు మాత్రమే వసూలు, లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు, భవన నిర్మాణం, అనుబంధ రంగాలకు ఊతమిచ్చేలా ఉచిత ఇసుక పథకం అమలు ఆరంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతల అన్నారు.

## గృహ నిర్మాణ అవసరాలకు ఉచిత ఇసుక



మంత్రి విశేష పూజలు నిర్వహించి ఇసుక కొండలు తవ్వి ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించారు. మంత్రి వెంట జిల్లా యంత్రాంగం, అధికారులు, స్థానిక ఎన్‌డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బండేపల్లిలో వైభవంగా శ్రీ పోతురాజు స్వామి తిరునాళ్ల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)

శ్రీ పోతురాజు స్వామి వారిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. డేగపూడి - బండేపల్లి కాలువ త్వరితగతిన పూర్తయ్యేలా ఆశీస్సులు అందించాలని పోతురాజు స్వామికి పూజలు చేశారు. కాలువ కల సాకారమైతే సుమారు పాతిక వేల ఎకరాలకు మడవ తీస్తే నీళ్లు పారే సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఓ వైపు కండలేరు, మరోవైపు కనుపూరు కాలువ జలాలతో మనుబోలును సస్యశామలం చేసేందుకు డేగపూడి కాలువకు నిధులు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టించామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే కమీషన్ల కోసం పనులను మూలనపెట్టారన్నారు. శ్రీ పోతురాజు స్వామి దీవెనలతో వీలైనంత త్వరగా రైతులు, రైతుబిడ్డలకు డేగపూడి - బండేపల్లి కాలువను అందుబాటులోకి తెస్తామన్నారు.




## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే శ్యాం బాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

ప్రతి ఒక్క వాహన చోదకుడు హెల్మెట్ తప్పక ధరించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే శ్యాం బాబు అన్నారు . ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్ నందు హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం హెల్మెట్ ధరించడం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన వ్యక్తి మరణంతో పాటు కుటుంబం యొక్క ఆర్థిక స్థితి కూడా చిన్న విన్నమవుతుందని, ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తమతోపాటు తోటి వారి ప్రాణాలు కూడా సమానమైనవని గ్రహించి వాహనాలను నడపాలన్నారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల న్యాయ సేవాదకర కమిటీలతో పాటు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ ఏల్చూరి సురేంద్రబాబు ,న్యాయవాదులు రవిశంకర్, వీర రాఘవులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించే ర్యాలీ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యాయమూర్తి కోరారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు






(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 8)

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మద్రిపూడి ,కూచిపూడి గ్రామాల లో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురి కి పంచిపెట్టారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరువరానివి అని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి గుర్తు చేశారు ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో ప్రాణాలను కాపాడిన ఘనత ఆయనదన్నారు కార్యక్రమంలో వైసిపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోదా రమణారెడ్డి, సీనియర్ నాయకులు మాచేపల్లి నాగయ్య, మాకినేని వెంకటరావు, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సర్పంచులు కదిరి భాస్కరరావు ,గంగిరెడ్డి రమణారెడ్డి, నాయకులు ఇనుకొల్లు మాదిరెడ్డి, బోనుబోయిన నరసింహారావు,రావులపల్లి నరసింహారావు, పులిచెర్ల రామిరెడ్డి, పుస్తెలమూరి బాల చెన్నారెడ్డి , తాళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, జి చైతన్య, తూగుట్ల నర్సారెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, పల్లకి బసిరెడ్డి, పూనూరి బ్రహ్మారెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వర్ రెడ్డి, పడిదపు వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారలేదు

### జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)**

ప్రభుత్వం మారి నెలరోజులు కావస్తున్నా పొదిలిలో ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఫోటోతోపాటు ఉప ముఖ్యమంత్రి ఫోటో తప్పకుండా పెట్టాలని స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీచేసినా నేటికి ఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో కూడా పెట్టకపోవటం అధికారుల నిర్లక్ష్యంగా ఉండటం మంచిది కాదని రసూల్ తెలిపారు. గురువారం నాటికి అన్ని కార్యాలయాలలో ఫోటోలు పెట్టకపోతే శుక్రవారం మేము ఫ్లెక్సీలు కట్టవలసి వస్తుంది అని అన్నారు. కొన్ని కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం జరుగుతుంది. అటువంటి వారికి పై అధికారులు గమనించి ప్రజలకు సేవా చేయాల్సిందిగా కోరారు.

# మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్

### ఘనంగా నివాళులర్పించిన వెంకటగిరి నియోజకవర్గ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి ఇన్‌చార్జి, జులై 8)**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన దిశగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కృషి చేద్దామని వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని నేదరుమల్లి నివాసంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునే దిశగా పాదయాత్ర దేశంలోనే తొలిసారిగా శ్రీకారం చుట్టి ప్రజా రంజక పాలన సాగించారని కొనియాడారు. దివంగత సీఎం వైయస్సార్ చూపిన బాటలో పయనిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

వైయస్సార్ సేవలను కొనియాడిన నేతలు

సీనియర్ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి నేత ను ఇక చూడలేమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సేతు రాశి బాలయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ఎందరికో ప్రాణ ప్రాణం చేసిన వైయస్సార్ చిరస్మరణీయుడని తెలిపారు. మాజీ కౌన్సిలర్ హరికృష్ణ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన దేశంలోనే ఆదర్శనీయమైందని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు.

# నారా లోకేష్‌తో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోమవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డిని నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పనులకు సంబంధించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

# నెల్లూరు రూరల్‌లో మహానేత

### డాక్టర్ వైఎస్సార్‌కు ఘన నివాళులు

### జిల్లా పార్టీ కార్యాలయం, రూరల్లోని అన్ని డివిజన్లు, గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ వైఎస్ఆర్ 75వ జన్మదిన వేడుకలు

### అన్ని ప్రాంతాల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)**

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని, చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ, నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రూరల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయా ప్రాంతాల్లో ఉండే దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వైయస్ఆర్, జిందాబాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జయహెూ జగనన్న, ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. రూరల్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పరిష్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టారు.









# ఏకేయూ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

### ఐదు విభాగాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)**

ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న పి జి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మార్చి నెలలో నిర్వహించిన మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి సోమవారం సాయంత్రం వర్చువల్ పద్ధతిలో లాంఛనంగా విడుదల చేశారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో మొత్తం 17 పి.జి.కోర్సులు ఉన్నాయి. ఆయా కళాశాలల నుంచి మొత్తం 1153 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, 72 శాతం ఉత్తీర్ణత 865 మంది విద్యార్థులు పాసైనట్లు ఏకేయూ పరీక్షల నియంత్రణాదికారి డాక్టర్ కే.వి.ఎన్.రాజు విలేఖరులకు తెలిపారు. మొదటి సెమిస్టర్ పి.జి పరీక్షల ఫలితాలలో ఎం.పి. ఎడ్, ఆక్వా కల్చర్, ఆయిల్ అండ్ ఫాట్స్, ఎకనామిక్స్, హిస్టరీ తదితర విభాగాలలో విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలను సాధించి విశ్వ విద్యాలయం కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేశారు. ఎం.బి.ఏ. విభాగంలో మొత్తం 407 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, వారిలో 86.7 శాతం ఉత్తీర్ణత తో 353 మంది, ఎం.సి.ఏ విభాగంలో మొత్తం 49 మందికి గాను 89.8 శాతం ఉత్తీర్ణత తో 44 మంది, ఎం.ఎడ్ విభాగంలో మొత్తం 182 మందికి గాను 65 శాతం ఉత్తీర్ణత తో 118 మంది, బోటని విభాగంలో మొత్తం 29 విద్యార్థులకు గాను 82.7 శాతం తో 24 మంది, కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 112 మందికి గాను 77.7 శాతం తో 87 మంది, గణిత శాస్త్రంలో మొత్తం 85 మంది విద్యార్థులకు గాను 57.7 శాతం తో 49 మంది, ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో మొత్తం 151 మంది విద్యార్థులకు గాను 61.6 శాతం ఉత్తీర్ణత తో 93 మంది, ఫిజిక్స్ విభాగంలో మొత్తం 23 మందికి గాను 13 శాతం ఉత్తీర్ణత తో ముగ్గురు, సంఖ్యాక శాస్త్రం విభాగంలో మొత్తం 6 మంది విద్యార్థులలో 83.3 శాతం ఉత్తీర్ణత తో ఐదు మంది, జువాలజీ విభాగంలో మొత్తం 16 మంది విద్యార్థులకు గాను 43.8 శాతం ఉత్తీర్ణత తో ఏడు మంది, సోషల్ వర్క్ విభాగంలో మొత్తం 14 మంది విద్యార్థులకు గాను 93 శాతం ఉత్తీర్ణత తో 13 మంది, ఎం. కాం. విభాగంలో మొత్తం 24 మంది విద్యార్థులకు గాను 58.3 శాతం తో 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. పరీక్షా ఫలితాల విడుదల కార్యక్రమంలో ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, సి.ఈ. డాక్టర్ కె.వి.ఎన్.రాజు, సి. టి.ఏ.డాక్టర్ జి.సోమ శేఖర, ఏ.సి.టీ.ఏ. డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా. శివరామయ్య తో బాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పిజీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు వి సి ప్రొఫెసర్ ఎం అంజిరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరి బాబు, సి.ఈ. డాక్టర్ కె.వి.ఎన్.రాజు తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

# ఎస్ఐ ప్రతాప్ సామాజిక సేవా దృక్పథం...!

### దుస్థితికి చేరుకున్న రోడ్డుకు మరమ్మతులు

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, వాహనదారులు

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 8)**

తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలోని యానాదివెట్టు వద్ద రోడ్డు మార్గం గుంతల మయంగా మారి, దుస్థితికి చేరుకుంది. వరదయ్యపాళెం వయా సత్యవేడుకు ప్రధానమార్గం కావడంతో ఇటువైపుగా ప్రయాణించే వాహనదారులు, ప్రజలు నిత్యం ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. తరుచుగా రోడ్డుప్రమాదాలు నెలకొంటున్న పరిస్థితి ఉండేది. ఈవిషయం గమనించిన వరదయ్యపాళెం ఎస్సై ప్రతాప్, తన ఉదారతను చాటుకున్నారు. జీఎస్‌పీను తరలించి, జేసీబీ సాయంతో గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపించారు. దీంతో గ్రామస్తులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎస్సై ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహానేతా...మరణం లేదు మీకు

### బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తిలో పండుగల దివంగత మహానేత జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 8)**

దివంగత మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు శ్రీ కాళహస్తి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పుష్ప మాలాలు వేసి నివాళి అర్పించిన అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేసిన గొప్ప మనిషి అని అన్నారు. రాజన్న సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని మహిళలు,పేద ప్రజలు నాడు సుఖసంతోషాలతో జీవించారన్నారు. అదే తండ్రి బాటలో జగనన్న ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజలకు, అక్క చెల్లెమ్మల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నారు అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని నేడు మీరు గెలిస్తే రేపు మేము గెలుస్తామని ఎవరైనా సరే ప్రజలు ఇచ్చిన బాధ్యతను గుర్తు పెట్టుకొని పని చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో వైయస్సార్ విగ్రహాలను తెలుగుదేశం పార్టీ వాళ్లు ధ్వంసం చేస్తున్నారని మీరు ధ్వంసం చేస్తే చెరిగిపోయే రూపం వైయస్సార్ ది కాదు అని ప్రజలందరూ వైయస్సార్ గారిని తమ గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు.

వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలకు స్వస్థ పలికే విధంగా తెలుగుదేశం అధిష్టానం చర్యలు చేపట్టాలని, అలాగే శ్రీకాళహస్తిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు తాను ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉన్నం వాసు నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి,పగడాల రాజు,గోర, ఫజల్,కంట ఉదయ్ కుమార్,పటాన్ ఫరీద్, ఉత్తరాజి శరవణ, గరికపాటి చంద్ర, ప్రభాకర రెడ్డి,గుణ,శ్రీవారి సురేష్,మున్నా, జయ శ్యామ్,పంతులు, మధు రెడ్డి, గంగిరెడ్డి, పసల సుమతి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, జయశ్రీ, పుట్ట హరి,భారతి, లక్ష్మి,దేవి,కొల్లూరు హరినాయుడు, యుగంధర్ రెడ్డి,పసల కృష్ణయ్య,గురూ నాగరాజు, డాక్టర్ శంకర్, ఆరిఫ్, శివ కుమార్ యాదవ్ గంగాధరం, విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్ యాదవ్, చల్లా జయరామయ్య, కందటి ఈశ్వర్ రెడ్డి, రెడ్డిపల్లి మురళి, ప్రభాకర్ రెడ్డి,సాయిబాబు నాయుడు,మనీ నాయుడు,కామి వేంకటేశ్వరలు, కమలాకర్, రాజేంద్ర, నరేంద్ర,భాస్కర్, భక్త, చంద్ర, అస్లాం, మునీర్, మనీ, షరీఫ్, శ్రీరాములు గౌడ్, పులి రామచంద్ర, శ్రీనివాసులు నాయుడు, టైలర్ శ్రీనివాసులు, అంకయ్య,పూడి రవి, గురు నాగరాజు, కాగితాల వెంకటేష్, చింతా రాజేంద్ర, ప్రభాకర్, పత్తి మని,వల్లం గోపి, అట్ల రమేష్, ఆష కిరణ్, నాగార్జున రెడ్డి, శివయ్య,లోకనాథం రెడ్డి, మోహన్ రెడ్డి, రాజారెడ్డి , పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గృహ యజమానులకు తక్కువ ధరకు ఇసుక



## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, పార్లమెంట్ సభ్యులు మాగుంట







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

గృహ యజమానులకు తక్కువ ఖర్చుతో ఇసుకను అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూతన ఇసుక విధానం ద్వారా తక్కువ ధరకు ఇసుక అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిలు అన్నారు. నగరంలోని వ్యవసాయం మార్కెట్లో భూగర్భ గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఇసుక విధాన పాలసీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల్లో ఇసుక మాఫియా ఏర్పడి గృహ యజమానులు ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని, టీడీపి ప్రభుత్వం ఇచ్చిన హామీల భాగంగా కూటమి ప్రభుత్వం నూతన ఫ్రీ ఇసుక పాలసీని తీసుకువచ్చి కేవలం 247 రూపాయలు టన్నుకు వసూలు చేస్తూ తక్కువ ధరతో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. ఒంగోలు నగరంలో మార్కెట్ యార్డ్ తో పాటుగా మినిస్ట్రీలో కూడా ఒక పాయింట్ ఏర్పాటు చేశామని అవసరమైన యజమానులు వినియోగదారులు నేరుగా చలానా కట్టుకొని తో పాటుగా బ్యాంకులో కూడా అకౌంట్ ద్వారా నగలు చెల్లించి ఆధార్ కార్డు ద్వారా వచ్చి ఇక్కడ సరఫరా తీసుకొని వెళ్ళవచ్చు అని అన్నారు. ట్రాక్టర్లు యజమానులు ఎవరైనా అధిక మించి వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు టాక్టరు నగర పరిధిలో ఒక కామన్ గా ధరలు నిర్ణయించే అవకాశం ఉందని అన్నారు. ప్రజల కోసం చేసిన ఈ పాలసీలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూగర్భ గనుల శాఖ అధికారులు విష్ణువర్ధన్ వీరేష్, టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు కామేపల్లి శ్రీనివాసులు బండారు మదన్ అయిన బత్తిన గనస్యం, తాతా ప్రసాద్, సిరిపురం వెంకట్రావు , చిరంజీవి, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి, మార్కాపురం వైసీపీ ఇంచార్జి అన్నా

## వికలాంగులకు స్వీట్లు అన్నదానం కార్యక్రమం చేసిన చెవిరెడ్డి, అన్నా







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 8)

దివంగత మహానేత, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని మానసిక వికలాంగులకు ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్వీట్లు పంచి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ 1వ లైనులోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికాలంగుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా కడియాల స్తంభం నందు వైయస్సార్ రాజశేఖర్ రెడ్డికి పూలమాల వేసి కేక్ కట్ చేసి దివంగత మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం పాఠశాలలోని చిన్నారులకు స్వీట్లు పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, తర్లపాడు ఎంపీపీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మార్కెట్ యార్డ్ మాది చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో ప్రమోషన్ ఆర్డర్ వెనక్కి తీసుకోవడం పై వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

అంగనవాడి ఆయాలకు ఇచ్చిన ప్రమోషన్ ఆర్డర్ ను ఒంగోలు ప్రాజెక్ట్ సిడిపిఓ అధికారులు వెనక్కు తీసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ ఒంగోలు ప్రాజెక్ట్ పరిధిలో, అర్బన్ లో అంగనవాడి వర్కర్స్ ఆయాలకు జీవో నెంబర్ 7 ప్రకారం అక్కడ సెంటర్లో ఖాళీగా ఉన్న కార్యకర్త (టీచర్) పోస్టులు ఆయాలకు ప్రమోషన్‌గా ఇవ్వాలని ప్రభుత్వం జీవో నెంబర్ 7 ప్రకారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జూన్ 27వ తేదీన జిల్లా కలెక్టం దినేష్ కుమార్ అంగనవాడి వర్కర్ ఆయాలకు ఒంగోలులో ఐదు మందికి కార్యకర్త (టీచర్లుగా) ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. కీర్తి ప్రియా కరవాది, రెజీనా బి ఉలిచి, భవాని ఎరిజర్ల, అశ్విని కొప్పోలు, పటాన్ సల్మా కోటవీధి ఈ ఐదుగురు ఆయాలకు టీచర్ కార్యకర్తగా ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. వీళ్ళందరూ జూన్ 27వ తేదీ నుండి టీచరుగా విధులు నిర్వహిస్తున్నారు.

ఈ నెల 2, 3 తేదీల్లో ఒంగోలు ప్రాజెక్టు అధికారులు, సిడిపిఓ వాళ్లు అంగన్వాడి సెంటర్‌కి వెళ్లి ఫోన్లు చేసి మాకు గత నెల జూన్ 27వ తేదీ ఇచ్చిన ఆర్డర్స్ వెనక్కి తీసుకున్నారు. మీరు కోర్టు, జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి వినతి పత్రాలు అందిస్తే మీ మీద చర్యలు తీసుకుంటామని బలవంతంగా విల్లింగ్ లెటర్స్ తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

వెంటనే అంగన్వాడి ఆయాలకు ఇచ్చిన ప్రమోషన్ ఆర్డర్స్‌ని ఇవ్వాలని, ఎవరైతే ఆర్డర్స్‌ని వెనక్కి తీసుకున్నారో అటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్
జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, నాయకులు కే ప్రశాంత్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఆదర్శం

## ఆకాష్ వికోటి

### నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెమినార్

### ముఖ్య అతిథిగా ఆకాష్ వికోటి

### ఆకాష్ వికోటికి ఘన సత్కారం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)

నిరంతరం కృషి పట్టుదలతో ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ... లక్షలాదిమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు నేడు దేశ నలుమూలల నారాయణ విద్యాసంస్థలను నెలకొల్పడం జరిగిందని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పొంగూరు సింధూర తెలిపారు. నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలోని సెమినార్ హాల్‌లో నిర్వహించిన సెక్సెస్ ఒడిసి కార్యక్రమానికి డాక్టర్ సింధూర హాజరయ్యారు. ఆమెతో పాటు ముఖ్యఅతిథిగా ప్రముఖ టీవీ స్టార్, స్పెల్‌బీ యూఎస్ కాంపిటీషన్‌లో ప్రపంచ విజేతగా నిలిచిన నెల్లూరు సిటీకి చెందిన చిన్నారి ఆకాష్ వికోటి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సెక్సెస్ ఒడిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆకాష్ విక్కోటిని డాక్టర్ సింధూరతో పాటు నారాయణ విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా సత్కరించారు. తదనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ సింధూర మాట్లాడుతూ స్పెల్ బి కాంపిటీషన్లో గెలుపొంది నెల్లూరు ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరింపజేసేలా చేసిన బాలమేధావి ఆకాష్ వికోటి నేటితరం విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. నెల్లూరుకు చెందిన ఆకాష్ వికోటి ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు సైతం అన్నీ కాంపిటీషన్ టెస్ట్‌ల్లో అగ్రగామిగా నిలుస్తున్నారని చెప్పారు. ఇంత ప్రతిభ చూపుతున్న నారాయణ విద్యాసంస్థల విద్యార్థులకు ఓ సారి బాలమేధావి ఆకాష్ వికోటిని పరిచయం చేసినట్లు తెలిపారు. తన అనుభవాలను నారాయణ విద్యాసంస్థల విద్యార్థులతో పంచుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు ఆమె తెలియజేశారు. అనంతరం బాలమేధావి ఆకాష్ వికోటి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో నారాయణ విద్యాసంస్థలు అగ్రగామిగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రణాళికలతో కూడిన చదువుతో ఖచ్చితంగా విజయం సొంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో విజయాలను అత్యంత సులభంగా కైవసం చేసుకోవచ్చని ఆకాష్ వికోటి తెలిపారు. నేను మా తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతోనే ఇంతటి ఘనవిజయాలని సొంతం చేసుకోగలిగానన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డీన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రక్తపరీక్ష కేంద్రాలు ఆన్‌లైన్ చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

జిల్లా వైద్య , ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లాలోని అన్ని రక్తపరీక్ష కేంద్రాలు ( ల్యాబ్‌లు) ఎక్సరే, సిటీ స్కాన్, యమ్.ఆర్.ఐ, డయాగ్నోస్టిక్స్ సెంటర్స్, అన్ని ప్రవేట్ ఆసుపత్రులు, ప్రసుత్తం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ ప్రకారం ఆన్ లైన్ రిజిస్టేషన్, రెన్యూవల్స్ చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఉంటే రానున్న 7 రోజులలో చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ పత్రిక ముఖంగా తెలిపారు. అలానే అన్ రిజిస్టర్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ క్రింద ఆన్ లైన్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రి కానీ, లాబ్స్, డయాగ్నోస్టిక్స్ సెంటర్స్ కానీ నడుపుచున్నచో మాకు తెలిసిన యడల వెంటనే క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ క్రింద తగు చర్యలు గైకొనబడునని తెలిపారు. డివిజన్ జిల్లా అధికారులు ఎంక్వయిరీకి వచ్చినప్పుడు సరైన ధృవ పత్రములు అందుబాటులో ఉండవలెను. రిజిస్టేషన్, రెన్యూవల్స్ సమయములో సమర్పించింన వైద్యులు, సిబ్బంది విధిగా విధులలో ఉండాలన్నారు. ఈ విషయములో ఏమి అయిన మార్పులు ఉన్నట్లు అయితే రిజిస్టేషన్ అధికారుల అనుమతితో మార్పులు చేయాలన్నారు. అలా తనిఖీ సమయములో ధృవ పత్రములు చూపని యడల ఆసుపత్రి, లాబ్స్, డయాగ్నోస్టిక్స్ కేంద్రాలపై చట్టరీత్య క్రిమినల్ చర్యలు క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ ప్రకారం తీసుకోబడతాయని తెలిపారు.

# ఎమ్మెల్యే విజయశ్రీని గజమాలతో సత్కరించిన పెంచలయ్య, ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 8)

సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసిన నెలవల విజయశ్రీ తొలి మహిళ శాసనసభ్యురాలుగా అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆదివారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన విజయోత్సవ ర్యాలీ సభలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుదిరి పెంచలయ్య , నియెజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డేగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని గజ మాలతో సత్కరించారు.

## వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 8) మండలంలోని దేవరాజు గట్టు సెంటర్ వద్ద మాజీ ముఖ్యమంత్రి దివంగతినేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్ర హానికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళి





అర్పించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి జన హృదయ నేతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని చంద్రశేఖర్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూటమి నాయకుల దాడుల లో గాయాల, దెబ్బలు తగిన కార్యకర్తలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహా యం కింద ఎమ్మెల్యే చంద్రశేఖర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి చలమారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుక

### రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం
### జయంతి సందర్భంగా కేక్ కటింగ్



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 8) మండలంలోని అన్ని గ్రామాలు బద్వీడు చెర్లోపల్లి, తోకపల్లి, పెద్దారవీడు, కొత్తపల్లి, బద్వీడు స్థానికవరం,



గ్రామ పంచాయతీలలో సోమవారం ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం.చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి పలువురికి పంచి పెట్టారు.అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జున రెడ్డి, వైసీపీ నాయకులు మాజీ డీలర్ మూల రమణారెడ్డి, పెద్దారవీడు సర్పంచి దుగ్గెం చెన్నమ్మ, బద్వీడు సర్పంచి సుబ్బయ్య, గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కంది విత్తనాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### ఏవో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 8) మండలంలోని కెల్లంపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి సి. హెచ్. వెంకటేష్ మండల రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మండల రైతులందరూ ఖరీఫ్ 2024-25 సంవత్సరం గాను ఎల్ఆర్జీ 52 కంది రకం విత్తనాలు 30% సబ్సిడీ రాయితీతో ఒక బ్యాగ్ 4కేజీ రూపంలో రూ.391.44 ధరకు కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సూచించారు.కావున కంది విత్తనాలు కావలిసిన రైతు సోదరలు అందరూ మీ గ్రామ పరిధిలోని గ్రామ రైతు సేవా కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా డి -కృషి అప్ నందు రైతు సంబందించిన వివరాలు అయినట్టు వంటి ఆధార్, పొలం పాసుబుక్ ద్వారా ఖాతా నెంబర్, పంట వేసే సర్వే నెంబర్, విస్తీర్ణం తెలియపరచి రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోన్న పిమ్మట నగదు చెల్లించిన వారం రోజులలోపు రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారి సి.హెచ్. వెంకటేష్ తెలిపారు. రైతులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిహెచ్ వెంకటేష్ కోరారు.

# అర్జీలను సహేతుకంగా సకాలంలో పరిష్కరించాలి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 8) అర్జీదారుల సంతృప్తే ప్రామాణికంగా ' మీకోసం ' పిటిషన్ల పరిష్కారం పై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమాన్ని సోమవారం మార్కాపురంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆమె నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 487 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ' మీకోసం ' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అర్జీలను సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. అర్జీదారులను తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలు అయితే అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె అన్నారు. మండల స్థాయి నుంచి పై స్థాయికి నివేదిక పంపితే, అది ఏ స్థాయిలో ఉన్నదో కూడా తెలుసుకొని వాస్తవ పరిస్థితిని అర్జీదారులకు చెప్పాలని ఆమె స్పష్టం చేశారు. పై అధికారులకు నివేదించాము, రిపోర్టు వచ్చాక చూస్తాము అంటూ మొక్కుబడి, ముక్తసరి సమాధానాలు కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు వ్యవహరించాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏ మాత్రమూ సహించబోనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కి ఆర్థిక సాయం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8) కాపు సంఘం ప్రకాశం జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకార మహోత్సవం చేస్తున్న సందర్భంగా 11-6-2024న కందుకూరు మండలం మాచవరం గ్రామంలో ఇంకొల్లు నరసింహారావు అనే జన సైనికుడు ఫ్లెక్సీలు కడుతూ కరెంట్ షాక్ తగిలి మరణించారు. సోమవారం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు, బంధువులు, కాపు నాయకులు ఇంకొల్లు నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాతల సహకారంతో అందిన ఆర్థిక సహాయం అందజేశారు. పారిశ్రామికవేత్త మద్దిశెట్టి శ్రీధర్ రూ.25 వేలు, కాపు సంఘం కందుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు దారం మాల్యాద్రి రూ.20 వేలు, ఉమ్మడి ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు లెజెండరీ సిటిజన్స్ అధ్యక్షుడు అడుసుమల్లి వెంకట్రావు రూ.20వేలు, మరి కొంత మంది కాపు దాతల సహాయం రూ.64,801 వెరసి రూ.1,29,801ల నగదు, 25 కిలోల బియ్యం బస్తాను వారి తల్లిదండ్రులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కొల్లా నారాయణ, అధ్యక్షుడు పెరూరి ఫణీంద్ర, సభ్యులు కాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపుశెట్టి రామ్మోహన్ రావు, కాపు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తోటి శ్రీహరి నాయుడు, కాపు సంఘం నగర కమిటీ సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు, గంధి శ్రీనివాసరావు, తంజావూరు శ్రీనివాసమూర్తి, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, కొల్లా హనుమంతరావు, కోటిపల్లి కృష్ణారావు, చిల్లర హనుమంతరావు, చెన్నంశెట్టి శివ, శ్రీపతి సుబ్బయ్య, లింగిశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సుంకేసుల గ్రామంలో నేను బడికి పోత

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 8) మండలంలోని సుంకేసుల గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేను బడికి పోత కార్యక్రమం సుంకేసుల గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ ప్రసాద్, పాఠశాల హెడ్ మాస్టర్ పంగులూరి కృష్ణప్రసాద్ పాఠశాల విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ బాగా చదువుకొని పాఠశాల, ఉపాధ్యాయులు, మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, ఎంపీటీసీ భూతపాటి అబ్రావతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి

### వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8) ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి కొనియాడారు. ఈరోజు ఆయన విగ్రహాలను కూల్చి వేస్తుంటే ప్రజలందరూ బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని చర్చి సెంటర్ వద్ద సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వైయస్సార్ అంటే భరోసా ఇచ్చే నాయకుడని గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. మంచి నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విగ్రహాలు కూల్చకుండా మంచి పాలన అందించాలన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొని ఆడారు. సిటీ కన్వీనర్ కటారి శంకర్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఆదరణ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని అనుమతులు ఉన్న పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు చేయనీయకుండా ఎందుకు అడ్డుకున్నారో తెలియదని దీనిపై జిల్లా కలెక్టర్‌ను కలుస్తామని అన్నారు. ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బొట్ల సుబ్బారావు, బొమ్మినేని మురళి, ఒంగోలు మండల క్లస్టర్ ఇంచార్జి రాయపాటి అంకయ్య, టి శ్రీనివాసరావు, వర్ధ శేషయ్య, తేలపల్లి గాంధీ, పత్రా బంగారం, దాసరి కరుణాకర్, మాజీ చైర్మన్ కటారి రామచంద్రరావు, సత్యనారాయణ రెడ్డి, వెంకన్న, ఆంజనేయ రెడ్డి, కార్పొరేటర్లు అంగిరేకుల గురవయ్య, నాగరాజు, చల్లా తిరుమల, ఈదర సురేష్ బాబు, ప్రవీణ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రేళ్ళ అమర్నాథ్, సాదం విజయలక్ష్మి, బొప్పరాజు జ్యోతి, ప్రమీల, పసుపులేటి శ్రీను, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)**
జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని చెప్పారు. జిల్లాలో ప్రధానంగా త్రాగునీరు, విద్యా, వైద్యం, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం 260 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లాపరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సిపిఓ ఎస్ రాజు డిపిఓ సుస్మిత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, జిల్లా మేనేజర్ లక్ష్మీ నరసింహారావు, పంచాయతీరాజ్ ఎస్.ఈ అశోక్ కుమార్, ఆర్అండ్‌బి ఎస్ఈ ఆర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్




**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 8)**
దివంతగ నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మండలంలోని కడపరాజుపల్లె గ్రామంలో మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మండల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం నాడు మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ వైసిపి మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మ యల్లేష్,డుమావత్ చంద్రకాంత్ నాయక్,లు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ క్రికెటర్ పోటీలలో మంచి ప్రతిభ చూపాలని అలాగే క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ఎదగాలని అన్నారు. అనంతరం టాస్ వేసి ఇరుజట్లతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. బహుమతులు:-మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20 వేలు, మూడవ బహుమతి రూ.10వేలు. ప్రతి మ్యాచ్ కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ కలదు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిన్నగుడిపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్, గుంటూరు ఆంజనేయులురెడ్డి, వట్టి రంగారెడ్డి, వట్టి శ్రీనివాసరెడ్డి, గుండారెడ్డి కాశిరామిరెడ్డి, వట్టి వెంకటరెడ్డి, బత్తుల అంజయ్య, గోనుగుంట్ల పెద్ద పోలయ్య, గుండా రెడ్డి శివారెడ్డి, గోనుగుంట్ల పోలూరాజు, వట్టి నాగార్జున రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రికెట్ ప్లేయర్స్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 75వ జయంతి





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 8)**
ప్రజా నాయకుడు,జన హృదయనేత, అపరభగీరధుడు, దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మంచి మనసున్న గొప్ప మహనీయుడు అని వైసిపి మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దివంగత మహానేత వైఎస్సార్ గారి 75వ జయంతిని పురస్కరించుకొని నటరాజ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మండల నాయకులు పాల్గొని, వైయస్సార్ విగ్రహానికి పాలభిషేకం చేసి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల రూపకర్తగా వైఎస్సార్ పేరు పొందరన్నారు. అనంతరం మండల పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాలలోని పలువురు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ చిత్తూరి హారిక,వైసిపి ప్రకాశం జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మ యల్లేష్, డుమావత్ చంద్రకాంత్ నాయక్. మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ,వల్లభనేని పవన్ కుమార్,సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి,మండ్ల రమణయ్య.వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఉచిత ఇసుక చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన కానుక

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే లోడింగ్

మినగల్లులో ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**(షణ్ముఖ వెలుగు, కోవూరు, జులై 8)**
ఉచిత ఇసుక పథకంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం బుచ్చిరెడ్డపాలెంలోని మినగల్లులో ఉచిత ఇసుక విధానాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంగా అధికారం చేపట్టిన వెంటనే మేనిఫెస్టో అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన కానుక అని వ్యాఖ్యానించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకే లోడింగ్ చేయాలని సూచించారు. ఉచిత ఇసుక పాలసీలో అక్రమాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిగారు హెచ్చరించారు. సీఎంగా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే తొలి సంతకాన్ని మెగా డిఎస్సీపై చేశారని అన్నారు. ఈ రోజు ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించి ప్రజలకు మేలు జరిగేలా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీవో మలోలా, సెబ్ సీఐ వసుంధర దేవి, బుచ్చి రూరల్ టీడీపీ అధ్యక్షులు హరికృష్ణ, బుచ్చి టౌన్ అధ్యక్షులు ఎం వి శేషయ్య, ఎంపిటిసి కీర్తన, మినగల్లు సర్పంచ్ పూజిత, కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, చప్పిడి శ్రీనివాసులరెడ్డి, స్థానిక నాయకులు సురేష్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో మత చిహ్నాలను తొలగించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)**



ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగం విధించిన లౌకిక విధానానికి కట్టుబడి ఉండే విధంగా, ధ్వని కాలుష్యాన్ని అరికట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఒంగోలు పట్టణం నందలి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓ పి డి.ఆర్. రాష్ట్రఅధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మత సేవలు తొలగించి మతసామరస్యానికి తోడ్పడాలని, ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అధికార హోదాలో అన్ని మతాల ప్రార్ధన ఆలయాల హాజరు కాకూడదని, అన్ని మతాల ప్రార్ధన ఆలయాల్లోని లౌడ్ స్పీకర్లు ధ్వని వారి ప్రాంగణాలకి పరిమితం చేయాలని, మతపరమైన ఊరేగింపులు,ఇతర పూజా విధానాలు రాజకీయ పార్టీల ప్రదర్శనలో లౌడ్ స్పీకర్లు డీజేలు నియంత్రించాలని, చట్టబద్ధ పాలన సేవా దృక్పథంతో ప్రభుత్వ కార్యాలయాల పని విధానంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరురంగారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 15వ,21వ,51వ, అధికరణ ప్రకారం ప్రభుత్వం మతపరమైన కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు. మతసామరస్యాన్ని కాపాడాలని భారత రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ గారికి ప్రజాసంఘాల నాయకులు అందజేయడం జరిగింది. సంయుక్త కలెక్టర్ గారు తగు చర్యలు తీసుకుంటామని ప్రజాసంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం జార్జి, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొంగర నరసింహం, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం ఎస్ టి పి టి నాయకులు అబ్దుల్ సత్తార్, టి ఆనంద్, ప్రజా కళా మండలి జిల్లా కార్యదర్శి పి శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు తాటిపర్తి వెంకటస్వామి, ఎం రమేష్ బహుజన సాంస్కృతి సమాఖ్య నాయకులు, ఓ.పి.డి.ఆర్.జిల్లా అధ్యక్షులు గాలి సంగీతరావు,ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రమణ్యం, డాక్టర్ ఈ.శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు, దాసరి అంకయ్య కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, జులై 8)**
మండలంలోని రైతులు తమ పొలాల్లో భూసారాన్ని పరీక్ష చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ సోమవారం తెలిపారు. ఈ సంవత్సరము మండలానికి 492 మట్టి నమూనాలు సేకరించి, పరీక్షల నిమిత్తం - ప్రయోగశాలకు పంపుతున్నామని. నత్రజని, భాస్వరం, పొటాష్, కాల్షియం, మెగ్నీషియం, గంధకం, జింక్, ఇనుము, బోరాన్, ఉదజని సూచిక, లవణ శాతం సేంద్రీయ కార్బన శాతం వంటి 12 రకాల పరీక్షలు చేసి వాటి ఫలితాల ఆధారంగా రైతులకు ఏ పంటకు ఏ ఎరువు ఎంత మోతాదులో వాడాలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్ష చేయించాలని తెలిపారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా మట్టి నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్యం పంపాలని తెలిపారు.




# ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 8)**
పొదిలి నగర పంచాయితీ పరిధిలోని బాప్తిస్టుపాలెం, పంచాయితీ కార్యాలయం ఎదురుగా వున్న ఎస్టీ కాలనీలలో స్వర్గస్తులైన కొమ్ముల షద్రక్ , పేరం చిన్న సుబ్బయ్య భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపి చెరొక రూ.5,000ల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాటూరి నారాయణ బాబు, జిల్లా అధ్యక్షుడు కె యల్లమందారెడ్డి, అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి అశోక్ బండి, మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరీముల్లా పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఓ ఆనంద్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 8)

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని చెప్పారు. జిల్లాలో ప్రధానంగా త్రాగునీరు, విద్యా, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం 260 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లాపరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సి పి ఓ ఎస్.రాజు డిపిఓ సుస్మిత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, జిల్లా మేనేజర్ లక్ష్మీ నరసింహారావు, పంచాయతీరాజ్ ఎస్.ఈ అశోక్ కుమార్ ఆర్, బి ఎస్ఈ ఆర్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

మురళీకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

సేవ్ ది అనిమల్ ఫౌండేషన్ చైర్మన్ తాడిపత్రి దివ్య ఆధ్వర్యంలో ఒంగోలు భాగ్యనగర్ నాలుగో లైన్ చివర మోడల్ టౌన్ ఎదురు సేవ్ ది యానిమల్ కేర్ సెంటర్ను ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేర్ సెంటర్లో ఉన్న జంతువులకు రాబిన్ వ్యాక్సిన్ వేయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ జంతువుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకురాలు తాటిపర్తి దివ్యాకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సుపరి పరిపాలన వేదిక నాయకులు లాయర్ చిట్టెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదరికం సమాజసేవకు అడ్డు కాదని దివ్య ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసి కుక్కలు పిల్లలు తదితర జంతువులకు ఆశ్రయం ఏర్పాటు చేసి వాటిని సంరక్షించి ఆహారం ఆరోగ్యం తదితర సౌకర్యాలు కలగజేయుడు ఎంతో కష్టంతో కూడిన పని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. మండవ లావణ్య. జంతు ప్రేమికుడు సికిందర్, సూర్య శ్రీ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష షహనాజ్ .రెడ్ క్రాస్ సభ్యులు మన్నం ప్రసన్న రాజు, కోసూరి శ్రీదేవి, వడ్డెంపూడి సుజాత, వెటర్నరీ హాస్పిటల్ నాగరాజు, తన్నీరు సురేష్ చౌదరి, డి శ్రీనివాస్, బొమ్మరిల్లు, రాజ్యలక్ష్మి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పుల్లలచెరువులో ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 8)

మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పంట పండినా.. ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన రైతు బాంధవుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద బిడ్డలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత కొలువులకు చేర్చిన ఘనత వైఎస్సార్ ది. ఆరోగ్యశ్రీతో ఖరీదైన కార్పొరేట్ వైద్యాన్ని నిరుపేదల చెంతకు తెచ్చి ప్రజారోగ్యానికి భరోసానిచ్చిన ప్రజా ఆరోగ్య దాత వైఎస్సార్. సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచారు. పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగానికి నాంది పలికిన ఆ వైతాళికుడే మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమే ఎరుగని అజేయుడి 75వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మల్లపాలెం ఎంపీటీసీ రాములు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖరరెడ్డి ఐదేళ్ల మూడు నెలలపాటు మాత్రమే పని చేశారు. కానీ ఆ కొద్ది కాలంలోనే పాలకుడికి మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో చేతల్లో చేసి చూపించారు. సమగ్రాభివృద్ధివైపు ఎలా పరుగులెత్తించవచ్చో దేశానికే చాటిచెప్పారు. వైయస్ఆర్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుందన్నారు. నమస్తే అక్కయ్యా, నమస్తే చెల్లెమ్మా.. నమస్తే తమ్ముడూ.. అని ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని అందుకే ఆ మహానేత చిరస్మరణీయుడు అని అన్నారు.అలాగే ఉమా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ రూపాయి డాక్టర్‌గా వైయస్ఆర్ జిల్లా జమ్మలమడుగులో 1949 జూలై 8న జన్మించిన వైయస్ రాజశేఖరరెడ్డి వైద్య విద్యను అభ్యసించారు. పులివెందులలో ఆస్పత్రి నెలకొల్పి ఒక్క రూపాయికే వైద్యం చేసి రూపాయి డాక్టర్‌గా ప్రజల ప్రేమాభిమానాలు పొందారు. డాక్టర్‌గా ప్రజల నాడి తెలిసిన వైయస్ఆర్ 1978లో రాజకీయ అరంగేట్రం నాటి నుంచి 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో హఠాన్మరణం చెందేవరకూ తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఎలిషల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీతో ప్రజారోగ్యానికి భరోసా 2004 మే 14 నుంచి 2007 జూన్ 26 వరకూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రూ.168.52 కోట్లను అధికారంలో ఉండగా వైఎస్ రాజశేఖరరెడ్డి విడుదల చేశారు. అనారోగ్యం పాలైన పేద కుటుంబాలు ఆపత్కాలంలో సాయం కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి రావాల్సిన ప్రయాసలకు స్వస్తి పలుకుతూ ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జానకి రఘు, ఉడుముల అరుణ, వైస్ ఎంపీపీ కోట్ల రమణరెడ్డి, సచివాలయం కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, సర్పంచులు సత్యనారాయణ రెడ్డి, కోటిరెడ్డి, దీనయ్య, శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు బాజీ, నాయకులు రోషిరెడ్డి, గడ్డం సుబ్బయ్య, గార్లపాటి బ్రాహ్మయ్య, కాశయ్య, హనుమంతురావు, ఆరెవుల ఇస్సాక్, గంగురాజు, మరియదాసు, గొడుగు అంజి, కాశిం బాషా, కే వి దినేష్, శరన్‌రెడ్డి, షర్మిల, పుల్లలచెరువు మండల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వామ్ తాడిపత్రి విభాగ్ ప్రమాణస్వీకారం













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 8)

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆదోని విభాగం వారు పొడిగింపు కర్తగా తాడిపత్రి విభాగ్ యొక్క ప్రమాణస్వీకారం అత్యంత ఘనంగా 28 మంది వామ్ కార్యవర్గ సభ్యులతో 15 మంది వామ్ మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులతో వామ్ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ అమృత హస్తాల మీదుగా జరిగిందని ఆదోని పట్టణ వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. 500 మంది పైచిలుకు హాజరైన ఈ సభకు ముఖ్య అతిథులుగా వామ్ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ , వామ్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సిఎంఎల్ దిలీప్ గారు, వామ్ గ్లోబల్ అడ్వైజర్ తాడేపల్లి రాజశేఖర్, వామ్ ఆంధ్ర రాష్ట్ర సౌత్ ప్రెసిడెంట్ జక్కసుబ్బరాజు, వామ్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్, వామ్ ఆదోని ప్రెసిడెంట్, వంకదారు శ్రీనాథ్ గుప్తా, మొదలగు అతిరథ మహారాజులు హాజరై ఎంతో కనుల పండుగగా ప్రమాణస్వీకారం జరిపించారు. వామ్ తాడిపత్రి గౌరవ అధ్యక్షులుగా తలుపుల సురేంద్రనాథ్, గౌరవ చైర్మన్‌గా నాగరాజు, ప్రెసిడెంటుగా వంకదారి రాజా, సెక్రటరీగా జయవరం రామచంద్రయ్య, ట్రెజరర్‌గా కుప్పం రత్నమయ్య, పీఆర్వోగా గొంట్ల కార్తికేయ, 25 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వామ్ తాడిపత్రి మహిళ విభాగ్ అధ్యక్షులుగా కంభం నాగరత్న, సెక్రటరీగా నగరూరు స్వర్ణలత, ట్రెజరర్ గా ముత్యాల సుబ్బలక్ష్మి, వారి 11 మంది కార్యవర్గము ప్రమాణ స్వీకారం కావించారు. వామ్ సమాజసేవలో అందరికన్నా ముందుండి, మెడికల్, ఉద్యోగాలు, చదువులు, న్యాయపరంగా, మ్యాట్రిమోనీ పరంగా, ఎన్నో విధాలుగా సేవలు అందిస్తోందని వామ్ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ అన్నారు. ఆదోని పట్టణ వామ్ అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా తాడిపత్రి విభాగ్ పొడిగింపు కర్తగా, సభలో వ్యవహార కర్తగా వ్యవహరించి 153 మందిని వామ్ సభ్యులు గా చేర్పించినందుకు వామ్ జాతీయ అంతర్జాతీయ అధికారుల ప్రశంసలు అందుకుని సన్మానించబడ్డారు.

# మరువని మహానేత వైయస్సార్ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 8)

చెక్‌పోస్టు వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘన నివాళులర్పించారు. కనిగిరి పట్టణం పరిధిలోని చెక్‌పోస్టు వద్ద గల వైయస్సార్ విగ్రహానికి వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మరువని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ అని అన్నారు. వారి ఆశయాల సాధన కోసం వారి తనయుడు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎమ్ ప్రసాద్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, రాచపూడి మాణిక్యాలరావు , మాజీ సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దాసరి మురళి, గోవర్ధన్ రెడ్డి ,దేవకి రాజీవ్ , దాదిరెడ్డి మాలకొండ రెడ్డి , నర్సారెడ్డి, నలగల్ల వైయస్సార్ యూత్ లీడర్ ఏసిపోగు సుందర్, ఆదాము, మహిళా నాయకులు నాగమణి, భారతి, రసూల్ బి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



